


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 296 బుధవారం 23-10-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఎన్ఐసికి ధరణి పోర్టల్ నిర్వహణ


# బాధ్యత

- పనితీరు బాగుంటే మరో రెండేళ్ల పెంపు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కారు
- ఈ నెల 29తో ముగియనున్న ప్రస్తుత సంస్థ గడువు
- ఈ నెల 25న సెక్రటేరియట్ లో జాయింట్ మీటింగ్

## మూడేండ్ల పాటు నిర్వహణ బాధ్యత

**తొలి సమయం, ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్**

ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ ఎన్ఐసీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని వ్యవసాయ భూముల లావాదేవీల అంశాన్ని మూడేండ్ల పాటు నిర్వహించాలని సూచించింది. పనితీరు బాగుంటే మరో రెండేండ్లు పెంచుతామని ఉత్తర్వుల్లో వివరించింది. బీఆర్ఎస్ ప్రబుత్వం 2020 అక్టోబర్ 29న ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. నిర్వహణ బాధ్యతను టెర్రా సీఐఎస్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించింది. వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు అన్నీ ధరని పోర్టల్ ద్వారానే కొనసాగుతున్నాయి. ఈ పోర్టల్ లో ప్రస్తుతం 35 రకాల మాడ్యుల్స్ అందుబాటులో ఉన్నాయి. ప్రతి సమస్యకు ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫీజులను ధరణి పోర్టల్




ఆన్?లైన్?లోనే వసూలవుతున్నాయి. భూ సమస్యల పరిష్కారానికి ఒక్కో అప్లికేషన్‌కు వెయ్యి రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. ఇప్పటి దాకా మొత్తం సుమారు 40 లక్షల లావాదేవీలు అయినట్లు సమాచారం. ప్రాథమిక సమాచారం నమోదులో జరిగిన అలసత్వం కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఎప్పుడో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న భూములకు, గతంలో అమ్మినవాళ్ల పేర్లు రావడం, కొన్నిచోట్ల పట్టా భూములు ప్రభుత్వ, అసైన్డ్? భూములుగా నమోదవడం గమనార్హం. విస్తీర్ణంలో హెచ్చు, తగ్గులు.. పట్టాభూమి అయినప్పటికీ నిషేధిత జాబితాలో ఉండటం కూడా సమస్యాత్మకంగా మారింది. పేర్లు తప్పుగా నమోదు కావడం, కొందరు భూము లు అసలు ధరణిలోనే నమోదు గాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో గ్రామాల్లో భూ వివాదాలు పెరిగిపోయాయి. వాటిని పరిష్కరించేందుకు ధరణి పోర్టల్ ను సమూలంగా ప్రక్షాళన చేస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అధికారంలోకి రాగానే ధరణి ప్రక్షాళన కోసం సబ్ కమిటీ వేసి విచారణ చేపట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేత ఎం.కోదండరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ పీటర్ అడ్వొకేట్ సునీల్, మాజీడిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ సహా సీసీఎల్ఏ మెంబర్ కన్వీనర్ ధరణీ కమిటీలో సభ్యులు. ధరణీ సమస్యలు, పరిష్కారాలపై ఈ కమిటీ అధ్యయనం చేసింది.

## నేడు వయనాడ్‌లో ప్రియాంక

# నామినేషన్

### హాజరవుతున్న సోనియా, రాహుల్, ఖర్గే



**తిరువనంతపురం,అక్టోబర్22:** కేరళలోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటా రు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది.

## శాంతిభద్రతలపై వివేకంతో

# ఆలోచించండి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబర్22:** రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు.



రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అదుపు తప్పిన లా అండ్ ఆర్డర్ పరిస్థితి చూస్తుంటే ఆందోళన కలుగుతోందని అన్నారు. రాష్ట్రానికి హోంమంత్రి లేకపోవటం, పోలీసులు రాజకీయ వ్యవహారాల్లో బిజీగా ఉండటంతోనే ఈ సమస్య తలెత్తిందని అభిప్రాయపడ్డారు. ఇకనైనా శాంతి భద్రతలు కాపాడే విషయంలో ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచించాలని కేటీఆర్ కోరారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో సమర్థవంతమైన పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారని.. వారి పని వారిని చేసుకొనిస్తే శాంతి భద్రతలు, రాష్ట్రంలో సామరస్యాన్ని కాపాడగలుగుతారని అన్నారు.

## ఆత్మహత్యలు చేసుకోకండి: నేరెళ్ల శారద

**హైదరాబాద్,అక్టోబర్22:** విద్యార్థులు ఎవరు ఆత్మహత్య చేసుకోవద్దని.. కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడితే నేరుగా తనకు కాల్ చెయ్యండని తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ల శారద విద్యార్థులకు సూచించారు. హైదరాబాద్ బాచుపల్లిలోని నారాయణ కాలేజీలో ఇటీవల ఇంటర్ విద్యార్థిని అనూష ఆత్మహత్యకు పాల్పడటంతో మంగళవారం ఆమె కాలేజీకి వెళ్లారు. అనూష మృతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా.. విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ఆందోళన వ్యక్తం చేసిననేరేళ్ల శారద.. నారాయణ జూనియర్ కళాశాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థిని అనూష ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. అనూష మృతి నేపథ్యంలో బాచుపల్లి నారాయణ జూనియర్ కళాశాల స్టాఫ్ మొత్తాన్ని మార్చాలని ఆమె ఆదేశించారు. తాను మీడియాతో మాట్లాడుతుండగా వీడియో రికార్డు చేసిన కళాశాల సిబ్బందిపై నేరేళ్ల శారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిజెపి ర్యాలీలో దుండగులు చేరారు

- వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు
- ఎంపి ఈటెల రాజేందర్ హెచ్చరిక

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్22:** ఎవరో దుండగులు తమ ర్యాలీలో చొరబడి కుట్ర చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ప్రశాంత వాతావరణంలో ర్యాలీ నిర్వహించాం. భాజపా కార్యకర్తల ముసుగులో కొందరు చేరి రాళ్లు, చెప్పులు విసిరారు. పారిపోతున్న వారిని పట్టుకుని మరీ పోలీసులు చితకబాదారు. కాషాయ పార్టీ ఎప్పుడూ ప్రజల రక్షణ, శాంతిని మాత్రమే కాంక్షిస్తుంది. ప్రతీకారం అనేది మా పార్టీలో ఉండదు. కాంగ్రెస్ పార్టీ పేరుకే లౌకికవాదం కానీ.. మతోన్మాదులను ప్రోత్సహిస్తోంది. కాంగ్రెస్ హయాంలో



హైదరాబాద్‌లో అనేక సందర్భాల్లో బాంబులు పేలాయి. వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రంలో మోదీ సర్కార్ వచ్చాక ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతోందని ఈటల అన్నారు. రాష్ట్రంలో ఆలయాలపై దాడులు, విగ్రహాల విధ్వంసం జరుగుతుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిశామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడుల వెనుక ఎవరున్నారో బయటపెట్టలేదని.. ఎవరు ఎందుకు దాడి చేశారో చెప్పలేదన్నారు. ముత్యాలమ్మ ఆలయంలో దాడి చేసిన వారు పక్కనే హోటల్‌లో ఉన్నావారని స్థానికులు చెబుతు న్నారన్నారు. హిందువులు జరిపిన ర్యాలీలో బయటవారు కావాలని చేసిన పనికి భక్తులను చితకబాదారని మండిపడ్డారు. ప్రజలను కొట్టిన పోలీసులకే ప్రమోషన్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని.. దీంతో తమపై కూడా హత్యాయత్నం కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ సమాజంలో శాంతిని కాంక్షిస్తోందని .. ప్రతీకారం తీర్చుకునే ప్రయత్నం చేయడంలేదని స్పష్టం చేశారు. సీఎంకు తమపై ఎందుకంత ద్వేశభావం కలిగి ఉన్నారని ప్రశ్నించారు. ఆలయాలపై దాడులు చేసిన వారిని పట్టుకోరంటూ మండిపడ్డారు. సీఎంలను మార్చేందుకు మతకలహాలు సృష్టించిన నీచ చరిత్ర కాంగ్రెస్ ది అంటూ విరుచుకుపడ్డారు. మర్రి చెన్నారెడ్డిని దించాలని మతకలహాలు సృష్టించారని.. వందల మంది శవాలపై రాజకీయాలు చేసే పార్టీ కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నాడు అనేక ప్రాంతాల్లో బాంబులు పేలాయని గుర్తుచేశారు. మోదీ ప్రధాని అయిన అనంతరం ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని చెబుతూ ఇలాంటి ఘటనల పీక నొక్కారన్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో శాంతి నెలకొల్పిన పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఆలయాలపై దాడులు చేస్తున్న వారిని వదిలిపెట్టి.. శాంతియుత ర్యాలీ నిర్వహించిన తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రెచ్చగొట్టే వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. ఎంఐఎం పార్టీ కోసం కాకుండా ప్రజాపాలనపై దృష్టి సారించాలని హితువుపలికారు. రక్తపాతాన్ని ఏ మత పెద్దలు ప్రోత్సహించరన్నారు. ఇప్పటికైనా తమపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జరిగే పరిణామాలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. ప్రజల విశ్వాసాన్ని పొందడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేసీఆర్ హయాంలో హక్కులను కాలరాశారని.. పోలీసులతో అణిచి వేస్తే అన్ని సమస్యలు పరిష్కారం కావని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

### సీయోల్‌లో కొనసాగుతున్న

# మంత్రుల పర్యటన

### హన్‌నది పునరుజ్జీవ ప్రాజెక్టు సందర్శన



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్22:** సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో తెలంగాణ మంత్రుల పర్యటన కొనసాగుతోంది. దక్షిణ కొరియాలోని ముఖ్యమైన హన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను మంత్రులు, అధికారుల బృందం పరిశీలించింది. సియోల్ నగరంలో నీటి సరఫరా, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థకు ఈ నది కీలకంగా మారింది. కాలుష్యానికి గురైన హన్ నదిని శుభ్రపరిచి దక్షిణ కొరియా ప్రభుత్వం పునరుద్ధరించింది. మొత్తం 494 కి.మీ. విస్తీర్ణంలో ఉన్న ఈ నది.. సియోల్ నగరంలో 40 కి.మీ. మేర ప్రవహిస్తోంది. ప్రక్షాళన తర్వాత శుభ్రంగా మారి, ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక ప్రదేశం, జలవనరుగా మారింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పురపాలకశాఖ, జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులు ఈ నదిని పరిశీలించారు.

## ఉక్రెయిన్ సమస్యకు

# త్వరగా పరిష్కారం

### పుతిన్‌తో భేటీలో మోడీ అభిప్రాయం

**న్యూఢిల్లీ,అక్టోబర్22:** బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం కోసం రష్యాలోని కజాన్ నగరం వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వీరిద్దరి మధ్య జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి వీలైనంత త్వరగా, శాంతియుత పరిష్కారానికి మద్దతు ఇస్తానని మోదీ పునరుద్ఘాటించారు. శాంతి పునరుద్ధరణకు సహకారం అందించేందుకు భారత్ సదా సంసిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ అంశంపై నేను నిరంతరం మీతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాను. నేను గతంలో చెప్పినట్టుగా సమస్యలను శాంతియుత విధానంలో పరిష్కరించుకోవాలని మేము భావిస్తున్నాం. శాంతి, స్థిరత్వం స్థాపనకు మేము సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ మానవీయతకే ప్రాధాన్యత ఇస్తాయి. రాబోయే కాలంలో కూడా సాధ్యమైన అన్ని సహకారాలు అందించడానికి భారత్ సిద్ధంగా ఉంది‘ అని అధ్యక్షుడు పుతిన్‌కు ప్రధాని మోదీ చెప్పారు. కాగా బ్రిక్స్ సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ ప్రస్తుతం కజాన్ సిటీలో ఉన్నారు. గత



మూడు నెలల వ్యవధిలో తాను రెండవసారి రష్యాలో పర్యటించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ‘మీ స్నేహానికి, సాదర స్వాగతానికి, ఆతిథ్యానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బ్రిక్స్ సదస్సు కోసం కజాన్ వంటి సుందరమైన నగరాన్ని సందర్శించే అవకాశం అవకాశం లభించడం పట్ల సంతోషంగా ఉంది. కజాన్ నగరంలో భారత కొత్త కాన్సులేట్ ప్రారంభం కావడంతో సంబంధాలు మరింత బలపేతం అవుతాయి‘ అని పుతిన్‌తో మోదీ అన్నారు.



# గీతా కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

## రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ

**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22 :** కల్లుగీతా కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా హాజరై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి గీతా కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీతా కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమన్నారు. కల్లు గీతా కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కల్లుగీతా కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీతా కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు, అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 మంది లబ్ధిదారులకు నేడు భద్రత కిట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియన్నారు.గీతా కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయల పరిహారం,ప్రమాదానికి గురై మరణించిన గీతా కార్మికులకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు గీతా కార్మికుడు ప్రయోగాత్మకంగాకాటమయ్య భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమ దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘం నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు పాటిస్తూ బాణసంచా వ్యాపారం నిర్వహించుకోవాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ






**తొలి సమయం, వరంగల్,అక్టోబర్ 22**
భద్రతా ప్రమాణాలను పాటిసూత బాణసంచా విక్రయదారులకు సూచించారు. దీపావళీ పండుగ సమీపిస్తున్న వేళ కమిషనరేట్ పరిధిలోని బాణా సంచా విక్రయదారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక స మావేశాన్ని నిర్వహించారు. అగ్నిపాపక, పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడూతూ బాణాసంచా విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి వుంటుందని. అనుమతుల కోసం వ్యాపాస్తులు ముందుగా తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారుల నుండి ఎన్.ఓ.సి పోందాల్సి వుంటుందని. అలాగే వ్యాపారస్తులు స్థల యజమాని నుండి అనుమతి పత్రాన్ని పోందాలని, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబంధిత ప్రభుత్వ అధికారుల అనుమతి కావాలని, పక్కా భవన వాల్లో వ్యాపారం నిర్వహించుకోనేవారు ముందుగా భవన ఇరుపక్కల ఇంటి యజమానుల అనుమతితో పాటు, భవన బ్లూ ప్రింట్ ఎనిమిది వందల రూపాయల ప్రభుత్వ బ్యాంక్ చాలాను దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందని. ముఖ్యంగా విక్రయదారులు తప్పని సరిగా విక్రయాలు జరిపే ప్రదేశంలో అగ్ని ప్రమాదాన్ని నివారణకై వినియోగించే ఇసుక, నీరు, ఇతర అగ్ని ప్రమాద నిరోధక సాధనాలు అందుబాటులో వుంచుకోవాలని, వీలైనంత వరకు వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని ఇరుకు ప్రదేశాల్లో కాకుండా, విశ లమైన ప్రదేశాల్లో నిర్వహించుకోవాలని. గత అనుభవనాలను దృష్టిలో వుంచుకోని వ్యాపారస్తులు అప్రమత్తంగా వుండటమే పోలీ సుల ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రధానంగా ఏలాంటి అనుమతు లేకుండా బాణా సంచా వ్యాపారం చేసేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడుతాయని అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహించే వారిని కట్టడి చేసేందుకు టా స్క్ ఫోర్స్ పోలీస్ ప్రత్యేక తనిఖీ నిర్వహిస్తారని. ఎవరైన అనుమతులు లేకుండా బానాసంచా వ్యాపారం నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలు సైతం దీపావళి పండుగను జరుపుకునే సమయంలో అప్రమత్తంగా వుండాలని. ముఖ్యంగా బాణాసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని, చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో పెద్దలు పిల్లల వద్ద వుండాలని తగు జాత్రలు పాటిస్తూ అనందోత్సల నడుమ దీపావళీ పండుగను జరుపుకుందమని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.ఈ సమావేశం లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, జిల్లా అగ్నిమాపక శ్రీధర్ రెడ్డి, అదనపు డీసీపీ రవితో పాటు ఏసీపీ లు, ఇన్స్ స్పెక్టర్లు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# వలస నిరోధక చట్టాన్ని అమలు చేయాలి

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్

**తొలి సమయం నూగురు వెంకటాపురం,అక్టోబర్ 22**
మంగళవారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 244 ని ఐదవ షెడ్యూల్ ప్రాంతాల పరిపాలనకు వర్తింపజేశాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలుఏజెన్సీ ప్రాంతాలలో రాష్ట్ర గవర్నర్ తో సంప్రదించి ఆదివాసుల అభివృద్ధి,శాంతి భద్రతలు,నిబంధనలు రూపొందించడానికి రాష్ట్ర గవర్నర్ అధికారి ఇవ్వడం జరిగిందని అన్నారు.

1959లో షెడ్యూల్డ్ ఏరియా ల్యాండ్ ట్రాన్సుర్స్ రెగ్యులేషన్ యాక్టు అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా రాతపూర్వక ఒప్పందంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న స్థిరాస్తులను ఆదివాసుల నుండి బదిలీ చేయడాన్ని నిషేధించిందని అన్నారు. 1959 చట్టాన్ని సవర్ణ చేసి 1970 చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు అనుకూలంగా భూమి బదిలీ చేయడానికి పూర్తిగా నిషేధించిందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గ్రామాల పరిధిలో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములను గిరిజనేతరులు కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. వలస గిరిజనేతరులు రాజకీయ అండదండలతో ఏజెన్సీలోకి వలసలు వచ్చి వ్యాపారాలు చేసి వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను, ఆదివాసి భూములను కబ్జా చేశారని వాపోయారు. గిరిజనేతరుల వలసలను అడ్డుకోవాల్సిన ఐటీడీఏ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులపై ఆదివాసి జీవన విధానాన్ని సాంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నం చేస్తూ ఆదివాసి చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసి జీవన మరణం పోరాటంలోకి నెట్టివేసిందని ఆదివాసి చట్టాలను కాపాడుతామని చెబుతూనే ఏజెన్సీ ప్రాంతంలో గిరినేతరులకు హక్కులు కల్పించడానికి ఈ తెలంగాణ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన అన్నారు.

గిరిజనేతరులు వలసలు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకొని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ నిత్యవసర వస్తువులను అధిక ధరలు అమ్ముతూ కోట్ల రూపాయలు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. వలస గిరిజనేతరుల దాడులతో మనుగడ కోల్పోతున్న ఆదివాసుల హక్కులు చట్టాల రక్షణకై భవిష్యత్తులో ప్రభుత్వం ఐదో షెడ్యూల్ నిబంధనలకు లోబడి రూపొందించాలని వలస గిరిజనేతరులపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుర్స కృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# జానపద కళారూపాలు తెలుగుజాతి అపూర్వ వారసత్వ సంపద

## వాటి రక్షణ సామాజిక బాధ్యత

## నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం

**తొలి సమయం, హైదరాబాద్ అక్టోబర్ 22**
జానపద కళారూపాలు మానవ నాగరికత మానవ పరిణామ క్రమాన్ని సృజనాత్మకతను వ్యక్తీకరించే సాధనాలని . జానపద కళలు తెలుగు జాతి అపూర్వ వారసత్వ సంపద వాటిని రక్షించుకోవడం సామాజిక బాధ్యత అని రచయిత' ఫ్రీలాన్స్ జర్నలిస్టు' తెలంగాణ ఎడ్యుకేషన్ .ఫోరం' రాష్ట్ర అధ్యక్షులు' నేదునూరి కనకయ్య అన్నారు. ఇటీవలి హైదరాబాద్లో జరిగిన అలై బలై దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రదర్శించబడిన వివిధ జానపద కళా రూపాల ప్రదర్శనను తిలకించిన అంతరం రచయిత 'ఫ్రీలాన్స్ జర్నలిస్టు' తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం' రాష్ట్ర అధ్యక్షులు' నేదునూరి కనకయ్య తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జానపద కళా రూపలకు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఆదరణ వుండేది.విజ్ఞానికి వినోదానికి కేంద్రంగా విలసిల్లాయి. ప్రపంచీకరణ' డిజిటలీకరణ 'నేపథ్యంలో సినిమా రంగం బహు ముఖంగా విస్తరించడం వల్ల జానపద కళలు ఆదరణ కోల్పోయాయి.

ఫలితంగా జానపద కళలపై ఆధారపడి బతికే కళాకారులకు ఆదరణ కరువై నిరుద్యోగానికి గురై పేదరికంలోకినెట్టివేయబడ్డారుబతుకు తెరువు లేక జానపద కళాకారులు పట్టణాలకు వలస పోయే పరిస్థితులు నెలకొనడంశోచనీయం .జానపద కళారూపాలు అంతరిస్తే భావి తరాలకు మన జానపద సంస్కృతి' వారసత్వాన్ని అందించలేం. కేంద్ర 'రాష్ట్ర' స్థానిక ప్రభుత్వాలు జానపద కళారూపాల రక్షణకు సమగ్రమైన చర్యలు తీసుకోవాలి.ప్రపంచంలో భారత జాతికి ఉన్న ప్రాచీన వైభవం 'వారసత్వ రక్షణకు జానపద కళారూపాల ప్రాధాన్యతకు పెద్దపీట వేయాలి.యూనివర్సిటీల్లో జానపద కళలఅధ్యయన పరిశోధన కార్యక్రమాలకు బడ్జెట్లో నిధులు కేటాయించి ఆదుకోవాలని రచయిత' ఫ్రీలాన్స్ జర్నలిస్టు' నేదునూరి కనకయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



# కొమురం భీం ఆదివాసి అస్తిత్వ పోరాట యోధుడు

## ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్



**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ అక్టోబర్ 22 :** కొమరంభీం జయంతి సందర్బంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచందర్ నాయక్.., ఖానాపూర్ ఎమ్మెల్యే ఎడ్మా బోజు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా రామచంద్రు నాయక్ మాట్లాడుతూ.. కొమురం భీం ఆదివాసి హస్తత్వ పోరాట యోధుడు అని కొనియాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జల్ జమీన్ జంగల్ నినాదం తో ఎదురు తిరిగి ప్రాణాలర్పించిన దీషాలి అన్నారు.

# ఎన్‌సిడి స్క్రీనింగ్ నిర్వహించిన వైద్య అధికారి మహేందర్



**తొలి సమయం, వాజేడు అక్టోబర్22**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో జగన్నాధపురం సబ్ సెంటర్ పరిధిలో గల గ్రామం కొప్పుసూరులో మాత శిశువు సంరక్షణ వైద్య అధికారి యోహితఆధ్వర్యంలో 30 సంవత్సరాల పైబడిన వారిని గ్రామాల్లో మధుమేహం. రక్తపోటు నిర్ధారణ పరీక్షలు,వైద్య శిబిరం నిర్వర్తించడం జరిగింది. గ్రామాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున చిన్నపిల్లలను బయటికి పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. క్షయ వ్యాధిగ్రస్తులకు తప్పనిసరి మందులు వాడాలని మధుమేహం. రక్తపోటు ఉన్నవారు తప్పనిసరిగా నెలవారి మందులు వాడాలని ఆశా కార్యకర్త ద్వారా ఈ వ్యాధిగ్రస్తులకు మందులు అందజేయడం జరుగుతుందని అధికారి వైద్య సిబ్బందికి ఆశా కార్యకర్తలకు తెలియపరచడం జరిగింది. జలుబు దగ్గు ఉన్నవారు కాచి చల్లార్చనీర్ తాగాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మూడు రోజులుగా నిల్వ ఉన్న నీరును పారబోయాలని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలింతలు. గర్భవతులు క్షయ వ్యాధిగ్రస్తులు. మధుమేహం. రక్త పోటు. వారిని పరీక్షించి మందులు అందజేయడం జరిగింది. పాల్గొన్నవారు మాతా శిశు సంరక్షణ వైద్య అధికారి యోహిత, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, సత్యనాగవేణి, అనుష,ఛాయదేవి,శేఖర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చర్లలో విద్యుత్ అంతరాయం

**తొలి సమయం చర్ల, అక్టోబర్ 22**
చర్ల విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా నేడు అనగా ది 23. 10. 2024 బుధవారం చర్ల పంచాయతీ ఆఫీస్ దగ్గర నుండి లింగాపురంపాడు రాహుల్ హాస్టల్ వరకు 11 కెవి పోల్స్ కొత్త లైను వేయుచునందున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకు చర్ల పంచాయతీ ఆఫీస్ ఏరియా, సి ఆర్ కాలనీ, పంచాయతీ ఆఫీస్ నుండి రాహుల్ విజ్ఞాన్ స్కూల్ లింగాపురం పాడు సబ్ స్టేషన్ వరకు విద్యుత్తు అంతరాయం ఏర్పడుతుంది. కావున వినియోగదారులు సహకరించవలసిందిగా విద్యుత్ అధికారి తెలిపారు.

# అద్వానీకి బిజెపి క్రియాశీలక సభ్యత్వం

## ఇంటికి వెళ్లి అందచేసిన పురందేశ్వరి

**న్యూఢిల్లీ,అక్టోబర్22:** బీజేపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వాణి కి పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని మంగళవారంనాడు అందజేశారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పురందీశ్వరి సహా పార్టీ సీనియర్ నేతలు అద్వాణీ నివాసానికి చేరుకుని ఆయనకు పార్టీ యాక్టివ్ మెంబర్‌షిప్ అందజేశారు. గౌరవసూచకంగా ఆయనను సన్మానించారు. బీజేపీ అగ్రనేత అయిన ఎల్‌కే అద్వాణి 1927 నవంబర్ 8న జన్మించారు. 1942 వలంటీర్‌గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో చేరారు. 1986 నుంచి 1990 వరకూ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చేశారు. ఆ తర్వాత 1993 నుంచి 1998 వరకు, 2004 నుంచి 2005 వరకూ కూడా పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖని నిర్వహించారు. 2024లో ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. కాగా, బీజేపీ రెండు విడతలుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా 10 కోట్లకు పైగా సభ్యత్వ నమోదు జరిగింది. గత సెప్టెంబర్ 2న బీజేపీ-2024 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపట్టారు. పార్టీ సభ్యత్వ రెన్యువల్ సర్టిఫికెట్‌ను జేపీ నడ్డా చేతులమీదుగా మోదీ అందుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక తంతుకాదని, కుటుంబసభ్యుల విస్తరణ అని ప్రధానిఈసందర్భంగా పేర్కొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిన జగన్: నాదెండ్ల

**ఏలూరు,అక్టోబర్22:** జగన్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసిందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత ఐదు సంవత్సరాలు వ్యవస్థలను వ్యక్తిగత అవసరాలకు, వారి స్వలాభం కోసం ఉపయోగించుకున్నారని ఆరోపించారు. రూ. 1674 కోట్లు బకాయిలు రైతులకు వైసీపీ ప్రభుత్వం చెల్లించలేదని మండిపడ్డారు. మంగళవారం ఏలూరులో మంత్రి నాదెండ్ల ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ... రూ. 13 లక్షల కోట్లు అప్పులు చేసి వెళ్లిపోయారని ఆరోపించారు. ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు అప్పగించిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్లో డబ్బులు పడతాయని స్పష్టం చేశారు. మొదటి రకం ధాన్యానికి మద్దతు ధర రూ. 2350లకు కొంటామని తెలిపారు. రైతులకు నచ్చిన రైస్ మిల్లులో ధాన్యాన్ని అమ్ముకోవచ్చని వెల్లడించారు. గోనెసంచులు హమాలి ట్రాన్స్‌పోర్ట్ ప్రభుత్వమే భరించి రైతుల ఖాతాలో డబ్బులు వేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# టిడిపి కార్యకర్త హత్య

## వైకాపా తీరుపై సోమిరెడ్డి ఆగ్రహం

**నెల్లూరు,అక్టోబర్22:** వైసీపీ నేతలు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి హెచ్చరించారు. చిల్లకూరు మండలం నాంచారం పేటలో వైసీపీ వర్గీయులు టీడీపీ కార్యకర్త మల్లారపు హరిప్రసాద్‌పై దాడి చేసి హత్య చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీలో ఉన్న హరిప్రసాద్ మృతదేహాన్ని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన వారిలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, తిరుపతి పార్లమెంట్ నియోజక వర్గం టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు టీడీపీ నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ మూకలు టీడీపీ కార్యకర్త హరిప్రసాద్‌పై బీరు బాటిళ్లతో పెట్రోల్ పోసి, దాడి చేసి దారుణంగా హత్య చేయడం దారుణమని అన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్లు సర్వనాశనం చేసి ప్యాలెస్‌లో శాంతి వచనాలు చెబుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు శాంతియుతగా ఉండాలని చెప్పడంతో టీడీపీ శ్రేణులు మౌనంగా ఉన్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణ జర్నలిస్టులారా... ఆలోచించండి..

## • జర్నలిస్టు సమాజానికి పట్టిన పీడను వదిలించుకునేందుకు సిద్ధం కండి



తాడూరి కరుణాకర్
డబ్ల్యూజెఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

జర్నలిస్టుల నివేశన స్థలాల కేటాయింపుకు సంబంధించి ప్రెస్ అకాడమీ చైర్మన్ కు ఏమి సంబంధం? ఈ విషయంలో నిర్ణయాధికారం తీసుకునే హక్కు ఆయనకు ఎక్కడిది? ఎప్పుడో వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వరంగల్ జర్నలిస్టులకు నివేషణ స్థలాల కేటాయింపు ప్రక్రియకు బీజం పడినా, 20 ఏళ్లుగా సమస్యను పరిష్కరించడంలో ఎందుకు విఫలమయ్యారు? అసలు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ఆయనకు ఉందా? ఆయన సొంత జిల్లా నల్లగొండలో జర్నలిస్టుల నివేశన స్థలాల భాగోతం అందరికీ తెలిసిందే! నల్లగొండ జర్నలిస్టుల ఆందోళన, కలెక్టర్ విచారణ, అక్రమంగా కేటాయించిన ప్లాట్లు రద్దు మన కళ్ళ ముందు జరిగినవే! అక్కడ జరిగిన అన్యాయం, అక్రమాలపై ఎన్నడైనా వీళ్లు నోరు ఎత్తారా? జర్నలిస్టు ఉద్యమ నేతనని చెప్పుకునే ఆయన కళ్ళకు తన సొంత జిల్లాలో జరిగిన అక్రమాలు కనిపించలేదా? ఇక ఖమ్మం జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయిస్తూ కేబినెట్ సమావేశంలో తీర్మానించింది. అక్కడి జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇప్పించడంలో, ఘనత వహించిన సంఘం నేతలు ఎందుకు వైఫల్యం చెందారు? ఖమ్మం జర్నలిస్టులు హౌసింగ్ సొసైటీ సభ్యుల ఇళ్ళ ముందు శాంతియుత ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి? బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన విలువైన భూమి ఎందుకు వారికి కాకుండా పోయింది? తొలుత ఏర్పాటుచేసిన హౌసింగ్ సొసైటీ పేరును ఎందుకు మార్పు చేయాల్సి వచ్చింది? తాజాగా సొసైటీ అధ్యక్షుడి రాజీనామా వెనుక మతలబు ఏమిటి? హౌసింగ్ సొసైటీ పై ఆదిపత్యం కోసం ఎందుకు ఘోరు జరుగుతోంది.. వీటికి సమాధానాలు చెప్పాల్సింది ఎవరో... కరీంనగర్ జిల్లా కేంద్రంలో 150 ప్లాట్లలో 118 జర్నలిస్టులకు కేటాయించి, మరో 32 తన అనుచరులకు పంచుకున్నా, 118లో కూడా అనర్హులకు అవకాశం కల్పించినా, జరిగిన అక్రమాల్ని ప్రశ్నించేందుకు తమది ప్రాతినిధ్య సంఘం అనేతెలంగాణ జర్నలిస్టులారా...ఆలోచించండి...జర్నలిస్టు సమాజానికి పట్టిన పీడను వదిలించుకునేందుకు సిద్ధం కండి... జర్నలిస్టుల నివేశన స్థలాల కేటాయింపుకు సంబంధించి ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు ఏమి సంబంధం? ఈ విషయంలో నిర్ణయాధికారం తీసుకునే హక్కు ఆయనకు ఎక్కడిది? ఎప్పుడో వైయస్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో వరంగల్ జర్నలిస్టులకు నివేషణ స్థలాల కేటాయింపు ప్రక్రియకు బీజం పడినా, 20 ఏళ్లుగా సమస్యను పరిష్కరించడంలో ఎందుకు విఫలమయ్యారు? అసలు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ఆయనకు ఉందా? ఆయన సొంత జిల్లా నల్లగొండలో జర్నలిస్టుల నివేశన స్థలాల భాగోతం అందరికీ తెలిసిందే! నల్లగొండ జర్నలిస్టుల ఆందోళన,కలెక్టర్ విచారణ, అక్రమంగా కేటాయించిన ప్లాట్లు రద్దు మన కళ్ళ ముందు జరిగినవే! అక్కడ జరిగిన అన్యాయం, అక్రమాలపై ఎన్నడైనా వీళ్లు నోరు ఎత్తారా? జర్నలిస్టు ఉద్యమ నేతనని చెప్పుకునే ఆయన కళ్ళకు తన సొంత జిల్లాలో జరిగిన అక్రమాలు కనిపించలేదా? ఇక ఖమ్మం జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు నివేశన స్థలాలు కేటాయిస్తూ కేబినెట్ సమావేశంలో తీర్మానించింది.అక్కడి జర్నలిస్టులకు నివేషణ స్థలాలు ఇప్పించడంలో, ఘనత వహించిన సంఘం నేతలు ఎందుకు వైఫల్యం చెందారు? ఖమ్మం జర్నలిస్టులు హౌసింగ్ సొసైటీ సభ్యుల ఇళ్ళ ముందు శాంతియుత ఆందోళనలు చేయాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి?బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన విలువైన భూమి ఎందుకు వారికి కాకుండా పోయింది? తొలుత ఏర్పాటుచేసిన హౌసింగ్ సొసైటీ పేరును ఎందుకు మార్పు చేయాల్సి వచ్చింది? తాజాగా సొసైటీ అధ్యక్షుడి రాజీనామా వెనుక మతలబు ఏమిటి? హౌసింగ్ సొసైటీ పై ఆదిపత్యం కోసం ఎందుకు ఘోరు జరుగుతోంది.. వీటికి సమాధానాలు చెప్పాల్సింది ఎవరో... కరీంనగర్ జిల్లా కేంద్రంలో 150 ప్లాట్లలో 118 జర్నలిస్టులకు కేటాయించి, మరో 32 తన అనుచరులకు పంచుకున్నా, 118లో కూడా అనర్హులకు అవకాశం కల్పించినా, జరిగిన అక్రమాల్ని ప్రశ్నించేందుకు తమది ప్రాతినిధ్య సంఘం అనే చెప్పుకునే నేతల గొంతులు ఎందుకు పెగలలేదు? దీనిపై అన్యాయం జరిగిన జర్నలిస్టులు పది నెలలుగా పోరాటం చేస్తున్నా, ప్రభుత్వ తమ జేబుల్లో ఉందని చెప్పుకునే సంఘం నేతలు ఏం చేసినట్టు? చివరకు కరీంనగర్ జర్నలిస్టులు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, ప్లాట్ల కేటాయింపుపై స్టే విధించింది.నల్లగొండలో అయినా, కరీంనగర్ లో అయినా నివేషణ స్థలాల పేరిట జరిగిన అక్రమాలపై ఆ సంఘం నేతలు విచారణ జరపాలని సంబంధిత జిల్లా అధికారులను ఏనాడైనా కోరారా? ఎందుకు కోరలేదు?ఇలాంటి వ్యక్తుల నేతృత్వంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల నివేషణ స్థలాల కేటాయింపు వ్యవహారం కనుక జరిగితే, ఇక మరెన్ని అక్రమాలు జరిగే అవకాశం ఉందో సోదర జర్నలిస్టులు ఆలోచించాలి.అసలు మీడియా అకాడమీ ఉద్దేశం ఏమిటి? అది చేయాల్సిన పనులు ఏమిటి? మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏ జిల్లా కేంద్రంలోనైనా జర్నలిస్టుల శిక్షణ తరగతులు జరిగాయా? జర్నలిస్టులు శిక్షణ తరగతులు నిర్వహించమని కోరడం లేదు.. నివేశన స్థలాలు.. అక్రిడిటేషన్ల గురించే అడుగుతున్నారు..

అక్రిడిటేషన్లు అంగట్లో సరుకుగా మారాయి.. వాటిని అమ్ముకుంటున్నారు.. అంటూ సాక్షాత్తు మీడియా అకాడమీ చైర్మన్...ముఖ్యమంత్రి గారి ముందే బహిరంగంగా మాట్లాడడం రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆయన ఇచ్చే సందేశం ఏమిటో అర్థం అయి ఉంటుంది. మీడియా అకాడమీ వ్యవహారాలు పక్కన పెట్టి, అక్రిడిటేషన్ల పాలసీ మేమే రూపొందిస్తాం, ఇళ్ల స్థలాలు మేమే ఇప్పిస్తామంటూ.. ప్రకటనలు చేసుకుంటున్న వారికి ఆ అధికారం ఎక్కడిదని అని ప్రశ్నించ దలుచుకున్నా.. రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ ఆ సంఘం సభ్యులు కాదు.. జర్నలిస్టుల కోసం రాష్ట్రంలో అనేక సంఘాలు పనిచేస్తున్నాయి.. జర్నలిస్టుల సంక్షేమం అన్ని సంఘాల సమిష్టి బాధ్యత. దానికి భిన్నంగా, ముఖ్యమంత్రిని నేనే, సమాచార శాఖ మంత్రిని నేనే, జర్నలిస్టులకు అన్ని చేయాల్సింది నేనే అన్నట్టు మీడియా అకాడమీ చైర్మన్ వ్యవహరిస్తుండడం.. ప్రభుత్వం కూడా ఈ విషయాలు తమ పరిధిలోని వ్యవహారాలు కాదన్నట్టు.. చూస్తుండడం సరికాదు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశావాహ దృక్పథం ఉంది. దాన్ని చేజేతులా పోగొట్టుకునే ప్రయత్నం చేయొద్దు. చివరగా...సుదీర్ఘకాలం జర్నలిస్టుల సంఖ్యా బలాన్ని అడ్డం పెట్టుకొని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ ప్రభుత్వాన్ని జోకుతూ,తమ పబ్బం గడుపుకుంటూ వస్తున్న నాయకులు ఎవరోమీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు! వాళ్లు ప్రస్తుతం "ఉట్టికి ఎగరలేనమ్మ.. స్వర్గానికి ఎగురుతా" అన్నట్టు.. ఇంద్రజాల, మహేంద్రజాల, టక్కు టమారా, గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. వారి కనికట్టును కట్టడి చేయాల్సిన బాధ్యత విజ్ఞులైన జర్నలిస్టులదే.. ఇక నోరు విప్పితే నీతులు, ప్రజాస్వామిక సూత్రాలు..చేసేవి మాత్రం.. పదవులు కాపాడుకునే ప్రయత్నాలు..అందుకే,మన సమస్యపై మనమే పోరాడుకుందాం.. మరొకరి పెత్తనం అవసరం లేదు..పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప...తాడూరు కరుణాకర్ చెప్పుకునే నేతల గొంతులు ఎందుకు పెగలలేదు? దీనిపై అన్యాయం జరిగిన జర్నలిస్టులు పది నెలలుగా పోరాటం చేస్తున్నా, ప్రభుత్వ తమ జేబుల్లో ఉందని చెప్పుకునే సంఘం నేతలు ఏం చేసినట్టు? చివరకు కరీంనగర్ జర్నలిస్టులు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే, ప్లాట్ల కేటాయింపుపై స్టే విధించింది.నల్లగొండలో అయినా, కరీంనగర్ లో అయినా నివేషణ స్థలాల పేరిట జరిగిన అక్రమాలపై ఆ సంఘం నేతలు విచారణ జరపాలని సంబంధిత జిల్లా అధికారులను ఏనాడైనా కోరారా? ఎందుకు కోరలేదు? ఇలాంటి వ్యక్తుల నేతృత్వంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల నివేషణ స్థలాల కేటాయింపు వ్యవహారం కనుక జరిగితే, ఇక మరెన్ని అక్రమాలు జరిగే అవకాశం ఉందో సోదర జర్నలిస్టులు ఆలోచించాలి. అసలు మీడియా అకాడమీ ఉద్దేశం ఏమిటి? అది చేయాల్సిన పనులు ఏమిటి? మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏ జిల్లా కేంద్రంలోనైనా జర్నలిస్టుల శిక్షణ తరగతులు జరిగాయా? జర్నలిస్టులు శిక్షణ తరగతులు నిర్వహించమని కోరడం లేదు.. నివేశన స్థలాలు.. అక్రిడిటేషన్ల గురించే అడుగుతున్నారు.. అక్రిడిటేషన్లు అంగట్లో సరుకుగా మారాయి.. వాటిని అమ్ముకుంటున్నారు.. అంటూ సాక్షాత్తు మీడియా అకాడమీ చైర్మన్...ముఖ్యమంత్రి గారి ముందే బహిరంగంగా మాట్లాడడం రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఆయన ఇచ్చే సందేశం ఏమిటో అర్థం అయి ఉంటుంది.మీడియా అకాడమీ వ్యవహారాలు పక్కన పెట్టి, అక్రిడిటేషన్ల పాలసీ మేమే రూపొందిస్తాం, ఇళ్ల స్థలాలు మేమే ఇప్పిస్తామంటూ.. ప్రకటనలు చేసుకుంటున్న వారికి ఆ అధికారం ఎక్కడిదని అని ప్రశ్నించ దలుచుకున్నా..రాష్ట్రంలోని జర్నలిస్టులందరూ ఆ సంఘం సభ్యులు కాదు.. జర్నలిస్టుల కోసం రాష్ట్రంలో అనేక సంఘాలు పనిచేస్తున్నాయి.. జర్నలిస్టుల సంక్షేమం అన్ని సంఘాల సమిష్టి బాధ్యత. దానికి భిన్నంగా, ముఖ్యమంత్రిని నేనే, సమాచార శాఖ మంత్రిని నేనే, జర్నలిస్టులకు అన్ని చేయాల్సింది నేనే అన్నట్టు మీడియా అకాడమీ చైర్మన్ వ్యవహరిస్తుండడం.. ప్రభుత్వం కూడా ఈ విషయాలు తమ పరిధిలోని వ్యవహారాలు కాదన్నట్టు.. చూస్తుండడం సరికాదు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశావాహ దృక్పథం ఉంది. దాన్ని చేజేతులా పోగొట్టుకునే ప్రయత్నం చేయొద్దు. చివరగా...సుదీర్ఘకాలం జర్నలిస్టుల సంఖ్యా బలాన్ని అడ్డం పెట్టుకొని, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే,ఆ ప్రభుత్వాన్ని జోకుతూ, తమ పబ్బం గడుపుకుంటూ వస్తున్న నాయకులు ఎవరో మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు! వాళ్లు ప్రస్తుతం "ఉట్టికి ఎగరలేనమ్మ.. స్వర్గానికి ఎగురుతా" అన్నట్టు.. ఇంద్రజాల, మహేంద్రజాల, టక్కు టమారా, గజకర్ణ గోకర్ణ విద్యలు ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. వారి కనికట్టును కట్టడి చేయాల్సిన బాధ్యత విజ్ఞులైన జర్నలిస్టులదే..ఇక నోరు విప్పితే నీతులు, ప్రజాస్వామిక సూత్రాలు..చేసేవి మాత్రం.. పదవులు కాపాడుకునే ప్రయత్నాలు..అందుకే,మన సమస్యపై మనమే పోరాడుకుందాం.. మరొకరి పెత్తనం అవసరం లేదు..పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప...

# ఆది వాసి ఆస్తిత్వ ఉద్యమ వేగుచుక్క కొమరం భీం

### భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు కళ్లెం వీరారెడ్డి




**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22**
కొమరం భీం ను ఆదివాసి అస్తిత్వ ఉద్యమ వేగుచుక్కగా భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు కళ్లెం వీరారెడ్డి కొనియాడారు.. మంగళవారం భగత్ సింగ్ స్టడీసర్కిల్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఆదివాసి హక్కుల పోరాట యోధుడు,భూమి, భుక్తి ,విముక్తి కోసం నిజాం నవాబును ఎదిరించి పోరాడి అమరుడైన ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా భగత్ సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ, తన జాతి విముక్తి కోసం పోరాటమే శరణ్యమని నమ్మి పోరాడి ప్రాణాలర్పించారు అన్నారు. జల్ జంగిల్ జమీన్ హమారా అని నినదించి కొండకోనల్లో, ప్రకృతి తో సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయం లో భాగమే అని ఎదురు తిరిగాడు అన్నారు. నిజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచిన పోరాటయోధుడు అన్నారు ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కొమరం భీమ్ అన్నారు. 19 28 నుంచి 1940 వరకు ఆదివాసి హక్కుల కోసం రణభేరి మోగించిన కొమరం భీం ను ఆదర్శంగా తీసుకొని నేడు కూడా ఉద్యమించవలసిన అవసరం ఉన్నది. వలస పాలన అనంతరం కూడా ఆదివాసి జీవితాలలో, అభివృద్ధిలో పెద్దగా మార్పు లేదు అన్నారు పోగా అనేక విధాలుగా వారిని అడవి నుండి దూరం చేసే కుటీల ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు అలాకాకుండా ఆదివాసీల అభివృద్ధి కోసం ,సంక్షేమం కోసం చిత్తశుద్ధితో ప్రభుత్వాలు పనిచెయ్యాలి అన్నారు వారి హక్కులకు రక్షణ కోసం పోరాటాల్లో భాగస్వామ్యం కావడమే కొమరం భీమ్ కు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తండ సదానందం, కోశాధికారి కొమిరే . ఉప్పలయ్య, గౌరవాధ్యక్షులు సోమ గోవర్ధన్, కార్యదర్శులు ఎస్. సైదులు రెడ్డి, కాపరబోయిన శ్రీనివాస్,మాలోత్ భావు సింగ్ సభ్యులు ఆవునూరి రవి .దరావత్ వీరన్న పాల్గొన్నారు.

# జీవో 29తో బహుజనులకు తీరని నష్టం

### ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మెన్ సాయిని నరేందర్



**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22 :**
ఆధిపత్య వర్గాలకు మేలు చేసే జి ఓ 29 వల్ల తెలంగాణలోని బహుజన ప్రజలకు తీరని నష్టం జరుగుతుందని, జిఓ29 రద్దు అయ్యేవరకు బహుజన వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అన్నారు. జిఓ 29కు వ్యతిరేకంగా హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద బహుజన సంఘాల జరిపిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కక్ష కట్టి బి.సి లకు నష్టం చేస్తున్నాయని, ఇ డబ్లు ఎస్ రిజర్వేషన్లతో కేంద్ర ప్రభుత్వం నష్టం చేస్తుంటే, జి ఓ 29 తో తెలుగు రాష్ట్రాలు నష్టం చేస్తున్నాయని, దొడ్డి దారిన ఆధిపత్య వర్గాలను ఉన్నత ఉద్యోగాల్లోకి పంపి రానున్న 30 ఏండ్ల వరకు వారి అధికారానికి అండ తయారు చేసుకునే కుట్ర పన్నారని అన్నారు. బిజెపి పాలనలో బి.సి లకు అన్యాయం జరుగుతుందని, కుల జనగణన జరిపి బి.సి లకు న్యాయం చేస్తామని రాహుల్ గాంధీ వాగ్దానం చేస్తే నమ్మిన ప్రజలు తెలంగాణలో కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారని అలాంటి బహుజన ప్రజలను రేవంత్ ప్రభుత్వం మోసం చేయడం సరికాదని ఆయన అన్నారు. జి ఓ రద్దుకు బహుజన ప్రజలు పార్టీలు, సంఘాలకు అతీతంగా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అగ్ర వర్ణాల పేదల కోసం తీసుకొచ్చిన ఇ డబ్లు ఎస్ తో అగ్రవర్ణాల్లోని సంపన్నులు బాగుపడుతున్నారని, ఇలాంటి అసమానతలను తొలగించిన నాడే సమసమాజం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి.సి పొలిటికల్ జాక్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ జీవో 29 ను ప్రభుత్వం దురుద్దేశపూర్వకంగా తీసుకువచ్చిందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర అభ్యర్థులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం బ్యాక్ డోర్ తో తలుపులు తెరిచిందని, ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు జీవో 29 తో మరణ శాసనం లికిస్తోందని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వరంగల్ ఎలా కేంద్రమైందో అదే తరహాలో ఇక్కడి నుంచి బహుజన ఉద్యమం ఉద్భవిస్తుందని అన్నారు. ప్రభుత్వ విధానాలు ఇలాగే ఉంటే వేలాదిమంది బీసీలు ప్రభుత్వంపై దండెత్తాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఇంటలెక్చువల్ ఫోరం నేతలు ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, ఐ ఎం ఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాళి ప్రసాద్, డాక్టర్ లక్ష్మి ప్రసాద్ నేతృత్వంలో పెద్ద ఎత్తున హాజరైన ఆందోళనకారులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయగా హన్మకొండ జాక్ అద్యక్షులు తాడిషెట్టి క్రాంతి కుమార్, తెలంగాణ మేధావుల ఫోరం నాయకులు డాక్టర్ కొంగ వీరాస్వామి, పులి రజనీకాంత్, వేణుమాధవ్, విద్యార్థి నాయకులు వీరస్వామి, గణేష్ తెలంగాణ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని

# భారీ మెజార్టీతో గెలిపించండి

### జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ






**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22:**
నల్గొండ-ఖమ్మం -వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల నమోదులో భాగంగా నేడు ప్రభుత్వడిగ్రీ,జూనియర్ కళాశాలు, గిరిజనఆశ్రమ ఉన్నత పాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలు(బాలికలు మరియు బాలురు) ,సాంఘిక సంక్షేమ బాలికల జూనియర్ కళాశాల,మైనార్టీ గురుకులం, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి ఓటరు నమోదు పత్రాలను పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ సంకా బద్రి నారాయణచేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ వాసి అయిన పింగిలి శ్రీపాల్ రెడ్డి కే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మహబూబాబాద్ మండల, జిల్లా తరుపున పిలుపునిచ్చారు.. త్వరలో పిఆర్సి, ఐదు డిఏల బకాయిలు ఇప్పించే బాధ్యత పి ఆర్ టి యు తీసుకుంటుందని తెలిపారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు,317 జీవోపై సుదీర్ఘ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, బి.గీత, హాల్యా నాయక్, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు భూక్య రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత, కీర్తన రెడ్డి,భవాని,సరిత,సుశీల,శ్రీనివాస్, మహబూ బాబాద్ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ కొప్పుల నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాధికారంలో వాటా కోసం బీసీలు

# సమైక్య పోరాటలకు సిద్ధం కావాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు




**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22:**
తరతరాలుగా అన్ని రంగాల్లో అన్యాయానికి గురైన బీసీలు రాజ్యాధికారంలో వాటా కోసం సమైక్య పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రఅధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో బిసి హక్కుల సాధన సమితి జిల్లా సమావేశానికి బత్తిని సదానందం గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే దేశ జన గణనలో బీసీ కులగణన చేపట్టాలని, మంత్రివర్గంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ పార్లమెంట్లో బిల్లు పెట్టి ఆమోదింప చేయనిచో దేశవ్యాప్తంగా బీసీలఆగ్రహాన్నిచవి చూడవలసివస్తుందనిహెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా యుద్ధ ప్రాతిపదికన కులగణన పూర్తి చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీల విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల తక్షణమే విడుదల చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ప్రసంగిస్తూ బీసీల డిమాండ్స్ పరిష్కరించకుంటే పాలకులకు బీసీలసత్తా ఏమిటో చూపిస్తామన్నారు. అక్టోబర్ 28 హైదరాబాదులో జరగనున్న బీసీ రాష్ట్ర సదస్సుకు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్,బీసీ నాయకులు జక్కురాజుగౌడ్, అనుకారిఅశోక్,ప్రవీణ్గౌడ్,రమేష్ ,కర్రేలక్ష్మణ్, మాలోతుశంకర్నాయక్ ,పోచయ్య ,బి.మల్లయ్య,అంకుషావలి, కోరపల్లి రమాదేవి,దువ్వ కనక లక్ష్మి పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ కొవ్వొత్తుల ర్యాలీ

### ప్రజలకు సేవ చేయడంలో ముందు వరుసలో ఉండేది పోలీసులు




**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 22**
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎస్ అధ్వర్యంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి నెహ్రూ సెంటర్ కూడలి, అక్కడి నుండి మోడల్ మార్కెట్ మీదిగా అంబేద్కర్ విగ్రహం, కోర్ట్ ముందు వరకు కొవ్వొత్తుల ర్యాలి పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ వారి త్యాగాలు ఉట్టి పడే విధంగా పోలీస్ తియ్యని దేశభక్తి గీతాలతో పోలీస్ అమరవీరుల యొక్క త్యాగాలను, వారి సేవలను గురించి ప్రజలకు తెలియజేస్తూ వారి యొక్క కీర్తి ప్రతిష్టలను కొనియాడుతూ కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యస్.పి గారు మాట్లాడుతూ పోలీసుల సేవ ప్రతి ఒక్కరికి ఏదో ఒక సందర్భంలో అవసరం వస్తుంది. ఈ సందర్భాలలో కొన్ని కష్టమైనా, ప్రజా రక్షణ కోసం పనిచేయాల్సి వస్తుంది. ఇందులో త్యాగాలు కూడా ఉంటుంది. 24ఐ7 ప్రజా సేవకోసం ముందుండి రక్షణ కల్పించేది ఒక్క పోలీస్ శాఖ మాత్రమే. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా అది బయటకు కనబడకుండా ఎంతో మంది ఇప్పటికి విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. వీరి త్యాగాలను ఎప్పటికీ మర్చిపోకూడదని యస్.పి తెలియజేసారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలో భాగంగా ఓపెన్ హౌస్, క్రీడా పోటీలు, వ్యాసరచన పోటీలు, హెల్త్ క్యాంపు, రక్త దాన శిభిరం లాంటి కార్యక్రమాలు నిర్వహించ్చునట్లు ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతి రావు, సిఐలు, ఆర్ఐలు, యస్ఐలు, ఆర్.యస్ఐలు పోలీస్ సిబ్బంది ప్రజలు, విద్యార్థులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# మద్యం ఆదాయ మత్తులో ప్రభుత్వాలు !

**తొలి సమయం హైదరాబాద్,**
ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి.అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితు లరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి.ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచ టానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుం బాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ధి మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి.ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడామద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే




అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకు న్నారు. దీనిని సిఎం చంద్రబాబు కూడా అంగీకరించారు. మద్యం వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి, పోటాపోటీగా అమ్మకాలను సాగించటానికి అవకాశం ఇచ్చినట్టవుతుంది. ఇలా వీధివీధినా మద్యం సులభంగా లభ్యం కావడం అనేది ఏ రకమైన అభివృద్ధి అన్నది ప్రబుత్వ పెద్దలు చెప్పాలి. ఇది ఓరకంగా ప్రజలను ఈ ఊబిలోకి లాగడమే తప్ప మరోటి కాదు. రెక్కాడితే కానీ డొక్కాడని వారు సంపాదించిన రోజువారీ కూలీని మద్యానికి తగలేస్తున్నారు. మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని, కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందే తప్ప ఆరోగ్యకర సమాజానికి బాటలు వేయడం లేదు.

ఎన్నికల సమయంలో మద్య నిషేధమూ, నియంత్రణ ప్రచారాస్త్రాలు అయితే, 2024 ఎన్నికల వేళ రాష్ట్రంలో నాణ్యమైన మద్యం దొరకటం లేదన్న మద్యం ప్రియుల ఫిర్యాదు ఒక ప్రచారాంశంగా మారింది. నాణ్యమైన మద్యం, బ్రాండెడ్ మద్యం, తక్కువ ధరకు మద్యం అన్న హామీలను స్వయంగా చంద్రబాబే వినిపించారు. అధికారంలోకి వచ్చాక మద్యం మీద కూడా శ్వేతపత్రం ప్రకటించి, జగన్ ప్రభు త్వం అనుసరించిన విధానం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ.18,860 కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. జగన్ మద్య నిషేధం తీసుకొస్తామని చెప్పి మోసగించారని, నాణ్యత లేని మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారంటూ ఘాటుగానే విమర్శిం చారు. ఈ క్రమంలో ఇప్పుడు మద్యం అమ్మకాలు పెంచాలి... ఆదాయం సమకూర్చు కోవాలన్న ధోరణిలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. మద్యం ధరలు కొంత మేర తగ్గించటం, అమ్మకాల సమయాన్ని రాత్రి 9 నుంచి 10 గంటలకు పొడిగించటం, దాదాపు 4 వేల ప్రయివేటు మద్యం షాపులను ఏర్పాటు చేయటం తాము కనుగొన్న పరిష్కారాలుగా కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి దేశంలోనే అత్యధికంగా తాగుతున్న పురుషులున్న తెలంగాణా రెండోస్థానంలో ఉండడం సిగ్గుచేటు. ఇప్పుడు ఎపిలో కూడా మద్యం ప్రియులు పెరిగి ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరే ఛాన్స్ ఉంది. బ్రాండ్ మద్యాన్ని అంతటా అందుబాట్లోకి తేవటమే ఈ కొత్త పాలసీ ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది. మొత్తానికి మద్యం విధానం అన్నది ప్రభు త్వాల మనుగడకు అవసరం. ప్రధాన ఆదాయ వనరుగా మద్య ఆదాయం బలపడింది. అందుకే ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాన్ని, ముఖ్యంగా కుటుంబాల స్థితిగతులను పట్టించు కోవడంలేదు. మద్యం దుకాణాలు పరిమిత సంఖ్యలో ఉండడం, వాటిని ప్రభుత్వ మే నిర్వహించటం, పరిమిత వేళల్లో పనిచేయడం, డ్రై డే పాటిం చటం వంటివిమద్యపానంపైనియంత్రణకు దోహదపడతాయి. గుజరాత్ తరవాత బీహార్‌లో ఇప్పుడు మద్య నిషేధం అమలవు తోంది. గతంలో ఉమ్మడి ఎపి రాష్ట్రంలోనూ మద్య నిషేధం అమల య్యింది. మహిళలు పెద్దఎత్తున ఉద్యమించి మద్యనిషేధాన్ని అమలు చేయించు కున్నారు. కానీ కొన్ని కేసులు చూపి చంద్రబాబు నాయుడు దాని దుంపతెంచాడు. ఇప్పుడేమో తక్కువ ధరకే మద్యం విక్రయాలు జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. గత ఐదేళ్లుగా అందుబాటులో లేని డిజిటల్ పేమెంట్స్ సైతం చేయవచ్చు. దాంతో నగదు చెల్లింపు సమస్యకు చెక్ పెట్టింది కూటమి ప్రభుత్వం. నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని మద్యం షాపు నిర్వాహకులను హెచ్చరించారు.

# ఇసుకలో దళారీ రాజ్యం

**- నిర్మాణాలపై ఇసుక ధరల ప్రభావం - అడిగినంత ఇవ్వనిదే కదలని లారీలు**

**- రీచ్ నుంచి నగరానికి చేరే వరకు తడిసి మోపెడు**

**తొలి సమయం, కరీంనగర్,అక్టోబర్22:** కాంగ్రెస్ ప్రబుత్వం వచ్చినా...తెలంగాణలో ఇసుక విధానంలో మార్పు రాలేదు. దోచుకున్నవాడికి దోచుకున్నంత అన్న చందంగా ఇసుకను ఎత్తి పోస్తున్నారు. రీచ్ మొదలు ఎత్తి అమ్మనే వరకు వివిధ స్టేజీల్లో దళారులు దందాలు సాగిస్తున్నారు. అందినకాడికి దోచుకుంటున్నారు. దీంతో కొనుగోలు దారుపై భారం పెరుగుతోంది. నిర్మాణ రంగంపైనా ప్రభావం పడుతోంది. మరోవైపు ఇసుకరీచ్‌ల వద్ద కాంట్రాక్టర్‌లు లారీల నుంచి అధికంగా వసూలు చేస్తున్నారు. అక్కడ పనిచేసే పిఓలు సైతం ముక్కుపిండి మరీ వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో లారీకి ఇసుకను ఎత్తడానికి అదనంగా రూ.6 వేలు లారీల యజమానులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల ఇసుకను అధిక ధరకు అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక, సిమెంట్ ధరలతో నిర్మాణ ధరల్లో కూడా భారీ పెరుగుదల కనిపిస్తోంది. దీంతో రియల్ ఎస్టేట్ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఇసుకలో తలా ఓ చేయి వేసి దోచుకోవడంతో కొనుగోలు ధర రెట్టింపు అవుతోంది. ఇప్పటికే ఈ విషయమై టిజిఎండిసి అధికారులకు ఫిర్యాదు చేశామని వారు పేర్కొంటున్నారు.

అయితే అక్రమాలపై ఫిర్యాదులు అందినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇసుక రీచ్‌ల వద్ద జరిగే దోపిడీతో తాము ఇబ్బందులు పడుతున్నామని లారీల యజమానులు వాపోతున్నారు. భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలలో ఈ దందా అధికంగా జరుగుతుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇసుక కోసం లారీల యజమానులు ఇసుక డిడిలను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తారు. 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ. 14,400లు, 32 టన్నుల ఇసుకకు రూ.13,100లు, 26 టన్నుల ఇసుకకు రూ.11,500లను లారీల యజమానులు చెల్లిస్తారు. అయితే ఇసుక డిడిలను కొనుగోలు చేసినప్పుడు ఏ రీచ్‌కు వెళ్లాలన్నది టిజిఎండిసి ఆ డిడిల్లో సూచిస్తుంది. ఆ డిడిలను తీసుకొని ఇసుక రీచ్‌ల వద్దకు లారీల యజమానులు వెళ్లినప్పుడు అక్కడ అదనంగా రూ.6 నుంచి రూ. 10 వేలు చెల్లిస్తేనే లారీల్లోకి ఇసుకను ఎత్తడం విశేషం. ఇలా అదనంగా డబ్బులను వసూళ్లు చేయడంతో ఒక్కో లారీ ఇసుకకు




రీచ్‌ల నుంచి హైదరాబాద్‌కు తీసుకురావడానికి డీజిల్‌తో కలిపి రూ.25 నుంచి రూ.30 వేలు ఖర్చు అవుతుందని దీనివల్ల ఎక్కువ ధరకు ఇసుకను అమ్మాల్సి వస్తుందని లారీల యజమానులు వాపోతున్నారు. ఇదంతా నిర్మాణ ఖర్చు పెరగడానికి కారణం అవుతోంది. దీంతోపాటు భద్రాద్రికొత్తగూడెం, ములుగు, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, భద్రాచలం, మంచిర్యాలతో పాటు మరికొన్ని రీచ్‌ల్లో కాంట్రాక్టర్‌లు, పిఓలు ఎక్స్‌ట్రా బకెట్ పేరుతో ఒక్కో బకెట్‌కు రూ.2 వేలు తీసుకుంటున్నారని, ఇది వద్దంటే ఇసుకను లారీల్లో వేయడానికి వారు ముందుకు రావడం లేదని లారీల యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాములుగా 35 టన్నుల ఇసుకకు ప్రభుత్వానికి డిడిల రూపంలో రూ.14,400లు చెల్లించి రీచ్‌ల వద్దకు వచ్చినప్పుడు లారీల్లోకి ఇసుకను ఎత్తడానికి సపరేట్‌గా రూ. 4వేలు, పట్టాదారుడికి రూ.1,000లు, జేసిబితో ఇసుకను ఎత్తినందుకు రూ.500లు, సీరియల్ నెంబర్ రాసినందుకు రూ.100, కాంటకు రూ.100, వే బిల్లుకు రూ.100ను లారీల యజమానులు చెల్లిస్తున్నారు. వీటితో పాటు అదనంగా ప్రతి లారీలో రెండు నుంచి మూడు బకెట్‌ల ఇసుకను ఒక్కో బకెట్ ఇసుకకు రూ. 2 వేలు మూడు బకెట్‌లను రూ.6 వేలను కచ్చితంగా చెల్లిస్తేనే లారీలను ఆ రీచ్‌ల నుంచి కాంట్రాక్టర్ బయటకు పంపిస్తున్నారు. యితే కాంట్రాక్టర్‌లు, పిఓలు అదనపు బకెట్‌ల పేరుతో తమను వేధిస్తున్నారని దీనివల్ల ఆర్‌టిఓలు, పోలీసులు అధికలోడ్‌తో వెళ్లే తమ లారీలను సీజ్ చేస్తున్నారని లారీల యజమానులు వాపోతున్నారు. దీంతోపాటు ప్రతిరీచ్‌ల వద్ద పనిచేపే పిఓలు ప్రతిరోజులు లక్ష రూపాయల వరకు సంపాదిస్తున్నారని వారి చెప్పింది వినకుంటే స్థానికంగా తమ లారీలను తిరగనివ్వడం లేదని లారీల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికే పలు రీచ్‌ల వద్ద ఉన్న పిఓలపై టిజిఎండిసి ఫిర్యాదులు అందుతున్న చర్యలు చేపట్టడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దళారీ వ్యవస్థను అరికట్టాలని కోరతున్నారు.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

**- 62వ ఏట అడుగిడిన హోంమంత్రి - మోడీతో విడదీయరాని బంధం ఏర్పాటు**

**న్యూఢిల్లీ,అక్టోబర్22:** బీజేపీ అపర చాణక్యుడిగాకేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కూ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవడానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశు భాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో, పార్టీ హైకమాండ్ నుండి చాలా మంది సహచరుల వరకు అందరూ నరేంద్ర మోడీని విడిచిపెట్టినప్పటికీ, ఒక వ్యక్తి ఎల్లప్పుడూ ఆయనతో ఉన్నారు.. అయనే అమిత్ షా. అక్కడి నుంచి వారి స్నేహం మరింతగా పెరిగింది. సోహ్రాబుద్దీన్ బూటకపు ఎన్‌కౌంటర్ ఆరోపణల కారణంగా 2010లో అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. 2010 జూలై 25న సీబీఐ అరెస్టు చేసింది. దాదాపు మూడు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. షా జైలుకు వెళ్ళిన తరువాత, మోదీ అతనిని జైలు నుండి బయటకు తీసుకురావడానికి ప్రయత్నించారు. ఆ సమయంలో షా కుటుంబానికి మోదీ అండగా నిలిచారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా అమిత్ షా గుజరాత్‌లో అడుగుపెట్టకుండా నిషేధం విధించారు. అయితే ఈ కేసులో అమిత్ షాకు క్లీన్ చిట్ లభించింది. ఈ రెండు ఘటనలు మోదీ, షా మధ్య స్నేహం బంధం బలపడింది. అప్పటినుంచి మోదీ సిఎం కావడంతో ఇక తిరుగులేకుండా పోయింది.

# రష్యాలో బ్రిక్స్ దేశాల సదస్సు

**రష్యాకు చేరుకున్న ప్రధాని మోడీ**




**న్యూఢిల్లీ,అక్టోబర్22:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగు తుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్ లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు.2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# సౌమ్యనాథ ఆలయం బహు ప్రాచుర్యం

**ఇక్కడి ఆలయం చేపపై అనేక కథనాలు**

**కలియుగాంతానికి ఇదే ముఖ్యమని ప్రచారం**



**రాజంపేట,అక్టోబర్22:** యుగాంతం గురించి బ్రహ్మంగారు కాలజ్ఞానంలో తెలుపుతుంది. మరి కొన్ని పురాణాలూ యుగాంతం గురించి చెబుతూనే వచ్చాయి. ఐతే యుగంతాం గురించి సౌమ్యనాథ స్వామి ఆలయంలోని చేప కూడా చెబుతుంది. స్వామివారి ఆలయంలో అంతర్ భాగంలో పైన ఒక రాతిపై చేప ఆకారాన్ని శిల్పంగా చెక్కారు. అక్కడ మత్స్య ఆకారాన్ని చెక్కడానికి పెద్ద చరిత్ర ఉంది. అక్కడి వేద పండితులు చెప్పే విషయాల ప్రకారం భవిష్యత్తులో భారీ వరదలతో ఈ ఆలయంలో లోపలికి నీరు చేరుకుంటుందని, ఆ నీరు ఈ చేపని తాకిన వెంటనే ఆ చేపకి ప్రాణం వచ్చి నీటిలో ఈదుతుందని పురాణాలు చెబుతున్నాయని వేదపండితులు అంటున్నారు. అప్పుడు ఈ కలియుగం అంతం అవుతుందని స్థల పురాణం చెప్తోందని అంటున్నారు. ఇంతకీ చేపకు జీవం వస్తుందా కలియుగం అంతం అవుతుందా అనేది శాస్త్రీయం. ఇది ఏమైనా కలియుగ అంతంపై అనేక పురాణాలు ఉన్నాయి అందులో ఇది ఒకటి. ఇదంతా అటుంచితే అన్నమయ్య జిల్లా నందలూరు మండల కేంద్రంలో సౌమ్యనాథస్వామి దేవాలయానికి బాగా ప్రాశస్త్యం ఉంది. 11వ శతాబ్దానికి చెందిన ఈ పురాతన దేవాలయం 10 ఎకరాల విస్తీర్ణం కలిగి 108 స్తంభాలతో నిర్మించబడింది. ఈ దేవాలయంలో 108 ప్రదక్షిణలు చేసి స్వామి వారిని మొక్కుకుంటే కోరిన కోర్కెలు తీరుస్తాడని భక్తుల విశ్వాసం. సౌమ్యనాథ స్వామి ఆలయానికి విశేష చరిత్ర ఉంది. ఈ ఆలయం స్థానిక ఇతిహాసాలు మరియు ఈ ప్రాంతంలోని ఆధ్యాత్మిక సంప్రదాయాలతో ముడిపడి ఉంది. ఆలయ వాస్తుకళకు ఆదరణ పొందిన చోళ రాజవంశ పాలనలో ఈ ఆలయం నిర్మించబడిందని నమ్ముతారు. శతాబ్దాలుగా ఈ ఆలయం విష్ణు భక్తులకు అతి ముఖ్యమైన ప్రదేశం. స్వామ్యనాథస్వామి ఆలయ నిర్మాణమే ఒక అద్భుతం సౌమ్యనాథుని గర్భగుడిలో ఎలాంటి దీపం లేకపోయినా మూలవిరాట్టు ఉదయం నుండి సాయంత్రం వరకు దేదీప్యమానంగా వెలుగొందే విధంగా ఆలయ నిర్మాణం జరగడం ఇక్కడ ప్రత్యేకత. ఆలయంలో కొన్ని శాసనాలపై సూర్య చంద్ర చిహ్నాలు ఉన్నాయి. ఆలయ కుడ్యాలపై మత్స్య, సింహ తదితర చిహ్నాలు ఉన్నాయి. ఆలయంలోని శిల్ప కలలకు ఎంతో పురాతన చరిత్ర దాగి ఉంది. అంతే కాదు కలియుగం అంతానికి చేపకు సంబంధం కూడా ఉందంటారు.

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

**నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత**

**ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి**

**న్యూఢిల్లీ,అక్టోబర్22:** ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో



పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతా రామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూన్గి÷డ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ఎ÷-లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు.